# వాక్యము శరీరధారి ఆయెను

**పాఠ్యోద్దేశం:** జీవనియమమును బయలు పరచుటకు దేవత్వముగల దేవుని కుమారుడు ఎట్లు శరీరధారి అయినదియు మరియు ఆయన తన శరీరమందు పాపమునకు శిక్ష విధించి విశ్వాసుల పాపము కొరకైన సంపూర్ణ బలి ఎట్లాయెనో చూపుట.

## ఉపోద్ఘాతము

*కాలము సంపూర్ణమైయున్నది. దేవుని రాజ్యము సమీపించి యున్నది మారుమనస్సు పొంది సువార్త నమ్ముడి.* *మార్కు 1:15*

అన్యజాతియైన రోమా, ప్రపంచమునేలు శక్తియైనది (లూకా 2:1). తమ్మును తాము పాలించుకొనుటకు పరిమిత అధికారము కలిగి ఇశ్రాయేలు రోమీయులకు లోబడియుండిరి (యోహాను 18:3). రోమీయుల ప్రతినిధిగా హేరోదు అను పేరుగల మూర్ఖుడైన రాజు ఇశ్రాయేలీయులను ఏలుచుండెను (మత్తయి 2:1). ఏలీయాయొక్క ఆత్మయు శక్తియుగలవాడై బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించుచుండెను (లూకా 1:17). మరియ అను పేరుగల కన్యక రాజైన దావీదు, యూదా మరియు అబ్రాహాముల వంశవృక్షమునకు చెందినదై ఒక మగ శిశువు కనునను సూచన ఇంతకు పూర్వమే స్వీకరించినది ఆ శిశువు ఇప్పుడు దాదాపు ముప్పది ఏండ్ల వయస్సు గలవాడైయున్నాడు (లూకా 1:34, 3:23; మత్తయి 1:2,6).

ఇంతకాలము గతించిపోయిన తరువాత ఇది నిజముగానే సంభవింపబోవు చున్నదా? దేవుని రాజ్యమును పాలించుటకు తుదకు దైవికరాజు (divine king) ను మనము కలిగియుండ బోవుచున్నామా? పైన చెప్పిన సంగతులు గత పాఠములోని పరిశీలన పట్టికతో ఏకీభవించిన పక్షమందు **ఔను** అనునదే జవాబు. క్రీస్తు వచ్చి యుండెనని మనము తెలుసుకొనుటకు ఆ పట్టికనుండి ప్రతి ప్రవచనమును **పాఠములో** పరిశీలన**చేయు**దము.

## పాఠము

యేసుక్రీస్తు దేవుని కుమారుడనుటకు ఎట్టి సందేహమును ఉండరాదు. మార్కు తన దైవీక వివరణ (divine account)లో దేవుని కుమారుడుగ యేసును ప్రదర్శించెను (మార్కు 1:1). దయ్యములు యేసు క్రీస్తును దేవుని కుమారునిగా గుర్తించినవి (మార్కు 5:7) యేసే తన కుమారుడని ధృవీకరించుటకు కొండమీద క్రీస్తు రూపాంతరము చెందినపుడు పరలోకము నుండి దేవుడు పలికిన పలుకులు ఈ క్రింది లేఖనములో గలవు.

*మేఘమొకటి వచ్చి వారిని కమ్మగా -ఈయన నా ప్రియకుమారుడు, ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములోనుండి పుట్టెను.* *మార్కు 9:7*

"సర్వోన్నతుని కుమారుడైన క్రీస్తువు నీవేనా" అని పరిహాసపు విమర్శలో ప్రధాన యాజకుడు యేసును అడిగెను. "అవును నేనే" అని యేసు చెప్పెను (మార్కు 14:61, 62). అయినను మనుష్యకుమారుడుగా యేసు తనను గూర్చి తాను వ్యక్తపరచుకొనెను (మార్కు 2:28; 8:38; 9:9,12,31). నిజముగా దేవుడు క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరచుకొనుచుండెను (2 కొరింథీ. 5:18).

భూమి మీద యేసు జీవితమునందు, మనము పూర్తిగా మనస్సునుంచక పూర్వము, **పరలోకసంబంధమైన దృక్పథముతో** భూమిపై ఆయన రాకను ఆలోచించు దము. ఉదాహరణకు -"అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని, మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని యేసు యూదులకు చెప్పి వారిని నిశ్చేష్టులు (shocked)గా చేసెను (యోహాను 8:58). కన్యయైన మరియ గర్భమందు ప్రవేశించి నప్పుడే యేసు తన ఉనికిని ప్రారంభించెనని తలంచరాదు. వాస్తవమునకు, సృష్టినిర్మాణ కార్యక్రమములో ఆయనను తెరమీద చూడగలము (హెబ్రీ 1:2; కొలస్సీ 1:16, 17). యేసు భూమికి పునాది వేసెనని హెబ్రీ గ్రంథకర్త చెప్పుచున్నాడు. అయినను భూమికి పునాదివేయబడక పూర్వమే దేవుడు ఆయనను ప్రేమించెను (హెబ్రీ 1:10; యోహాను 17:24). దేవుని కుమారుడైన యేసు క్రీస్తు **మానవ యుగానికి**, లోక నిర్మాణమునకు **ముందునున్న వాడు.**

క్రీస్తు శరీరధారి కాకపూర్వము ఆయనను చూచు భాగ్యము మనకు లభించి యుండిన యెడల ఆయనను మనము ఎట్లుకనుగొనియుందుము? దేవుని స్వరూపము గలవాడై తండ్రి మహిమలో పాలుపొందెనని లేఖనములు మనకు బయలు పరచు చున్నవి (ఫిలిప్పీ 2:6; యోహాను 17:5). ఆయన వాక్యమై యుండెను వాక్యము దేవుడై యుండెను అయినను తండ్రి ఆయన కంటె గొప్పవాడు (యోహాను 1:1; 14:28). ఒకప్పుడు (at some point) ఆయన తనకుండిన ఆ మహిమనుండి **తన్నుతాను రిక్తునిగా** చేసుకొని మానవ స్వరూపములో రూపొందు ప్రక్రియను ఆయన ఆరంభించెను (ఫిలిప్పీ 2:7). దేవుని కుమారుడు భువికేతెంచు వేళ పరలోకములో ఆయనకొరకు "వీడ్కోలు సభ" (going away party) జరిగియుండునా? ఏది ఏమైనను ఆయన పరలోకమునుండి వచ్చెను (యోహాను 3:13). దేవదూతలకంటె ఆయన కొంచెము తక్కువవాడుగా చేయబడెను (హెబ్రీ. 2:7). అన్ని విషయములలో ఆయన తన సహోదరుల (మానవుల) వంటివాడై దాసుని స్వరూపము ధరించుకొనెను (హెబ్రీ 2:17; ఫిలిప్పీ 2:7). తుదకు "పాపమెరుగని ఆయనను దేవుడు మనకోసము పాపముగా చేసెను". (2 కొరింథీ. 5:21). యేసు నిమిత్తమై పరలోకమందు వీడ్కోలు సభ జరిగియుండినదేమో మనమెరుగముగాని క్రీస్తు లోకములోనికి వచ్చినప్పుడు ఆయనకొరకు బేత్లెహేము గ్రామములో ఆహ్వానసభ (Coming into the world part)ను దేవుడు

నిశ్చయముగా ఏర్పాటుగావించెను. తూర్పు దిక్కున దేవుడు నక్షత్రమును ప్రకాశింపజేయగా జ్ఞానులు ఈ ఆనందములో పాలుపొందుటకు తూర్పు దేశము నుండి ఏతెంచిరి. ఈ క్రింది లేఖనములు ఆలోచించుము.

*యూదుల రాజుగా పుట్టినవాడెక్కడనున్నాడు? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి.* *మత్తయి 2:2*

యేసు ప్రాణమును తీయుటకు రాజైన హేరోదు వెదకినందున ఆయన యొక్క భూ ప్రవేశము **కీడుచేత చీకటాయెను** (మత్తయి 2:16-18). యేసు జననము ఒక ఆశీర్వాదమై యుండినను అధికారము కొరకైన హేరోదు దురాశ, బేత్లెహేము దాని పరిసరప్రాంతములలో మగ శిశువులు గల కుటుంబములకు గొప్ప దుఃఖము కలుగ జేసెను (మత్తయి 2:16-18). తత్ఫలితముగా, యేసు మరియు ఆయన యొక్క భౌతిక తల్లిదండ్రులు ఒకచోట స్థిరపడి దేవుని కుమారుడు మనుష్య కుమారుడుగా పెరుగుచుండుటకు పూర్వము, వారు పలాయితులు (fugutive)గా జీవింపవలసి వచ్చినది (మత్తయి 2:19-23). పరలోకమును విడిచిపెట్టక పూర్వము ఆయన కలిగి యుండిన మహిమకిది ఎంత వ్యత్యాసముగానున్నది! ఒకవేళ వీడ్కోలు సభ జరుగక పోయిన పక్షమందు అందుకు కారణము మన పరిశీలన పట్టికలోని ప్రవచనములను పరలోక సంబంధమైన వ్యక్తులు ఎరుగక పోవుట కాదు (1 పేతురు 1:12). నాల్గవ పాఠములోని పరిశీలన పట్టికనుండి **అనేకమైన ప్రవచనములను** పరిశీలన చేసితిమని దయతో గమనింపుడు.

ఈ సమయమున మనము మన పాఠముయొక్క పేరు మరియు ఉద్దేశ్యములను ధ్యానించుదము. **దైవత్వము కలిగియుండిన దేవుని కుమారునికి శరీరధారి కావలసిన అవసరమెందులకు వచ్చినది?** తన శరీరమునందు పాపమునకు శిక్ష విధించుట, క్రీస్తు భూమి మీదకి రావలసిన కారణములలో ఒక కారణము (రోమా 8:3). మంచి చెడ్డల తెలివి కలిగి భౌతిక దేహములో నివసించినను ఆయన ఎన్నడును చెడును ఎన్నుకొనకుండుట వలన తన శరీరమందు పాపమునకు శిక్ష విధించిన వాడాయెను. ముప్పది ఏండ్లుగా ఆయన అన్నివేళల మంచినే ఎన్నుకొనెను. మనుష్య కుమారుడొకడు దేవుని చిత్తమును జరిగించెను. ఇది తండ్రిని సంతోష పరిచెను. కేవలము బలులు, అర్పణలు దేవునిని సంతోష పరచలేకపోయినవి. కాని, **దేవుని చిత్తమును** జరిగించి తన శరీరమందు పాపమునకు శిక్ష విధించిన క్రీస్తు యొక్క బలి తండ్రిని సంతోష పరిచెను (హెబ్రీ 10:4-10). ఇది దేవుని సంతోషపరిచినది. ఏలయనగా, త్రోవ తప్పిన తన పిల్లలను తనతో సమాధానపరచుకొని యాజకులైన కుమారులతో యొక రాజ్యమును కలిగియుండుటకు క్రీస్తు బలి కారణమాయెను (ప్రకటన 1:6). మనంతట మనముగా ఎట్టి కార్యమును చేయలేము. కావున, దైవికమైన వ్యక్తి శరీరధారి కావలసి వచ్చెను.

వ్యక్తిగతముగా, యేసుయొక్క సమాధానపరచు పరిచర్య మనకొరకు చేసిన దేమనగా - దేవుని మనస్సులో నుండి మన ప్రాచీన స్థితిని తొలగించి వేసినది (హెబ్రీ 8:12; అపో. కార్య. 2:38). అపొస్తలుడైన పౌలు **మన ప్రాచీన స్థితిని** "శరీరేచ్ఛలతో కూడిన స్వభావము" (body of flesh) అనియు "ప్రాచీన స్వభావము" (old self) అనియు గుర్తించెను (కొలొస్స. 2:11; రోమా 6:6). ఈ క్రింది లేఖనము ప్రకారము యేసుయొక్క సమాధాన పరిచర్య క్రీస్తునందు మనలను "నూతన సృష్టి" (new creature)గా చేసినది.

*కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.* *2 కొరింథీ 5:17*

దేవుని రాజ్యములోని ఈ నూతన జీవితము **శుద్ధీకరింపబడిన మనస్సాక్షి** కలిగి జీవించు జీవితము (హెబ్రీ. 9:14). మనఃస్సాక్షిని సహా శుద్ధీకరించి సంపూర్ణ శుద్ధీకరణను మన కీయగలిగినది యేసు రక్తము మాత్రమే (హెబ్రీ. 10:1-4). "విశ్వాసనియమము ద్వారా మనము దేవుని నీతి అగునట్లు" మనకొరకిది జరిగింపబడినది (రోమా. 3:21-26; 4:22-5:1; 5:17,21). "ఒక పుణ్యకార్యము వలన కృపాదానము మనుష్యుల కందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెన"ని అపొస్తలుడైన పౌలు చెప్పెను (రోమా. 5:18). క్రైస్తవులమైన మనము దేవుని నీతి అను వరమును పొందిన తరువాత వరముగా నీయబడిన జీవము (justified life)లో దేవుని కుమారులుగా నీతి విషయమై జీవించుదము (2 పేతురు 2:24).

మానవుని కొరకు దేవుడు ఆశించినదంతయు, పైన చెప్పిన సంగతులు మాత్రమే కావు. **దేవుని ఎరిగి, సహోదరులను ప్రేమించి మనము సత్క్రియలయందు ఆసక్తిగల వారము కావలసినవారమైయున్నాము.** (యోహాను 17:4; 1 యోహాను 3:14; తీతు 2:14). ఈ సంగతులు జరుగకపోయిన యెడల మనము నూతన సృష్టియైయున్నను దేవుని నిత్యరాజ్యములో నిత్య జీవనము మనము స్వతంత్రించుకొనలేము. మనము శాశ్వతముగా దేవునితో సమాధాన పరచబడలేము. అయితే, మనము దేవునితో సమాధానపరచబడిన పిమ్మట దేవుని ఎరుగగలిగి సహోదరులను ప్రేమించి, నీతి విషయమై జీవించి, సత్క్రియలయందు ఆసక్తిగలవారముగా నుందుము. ఇవి సంభవించినప్పుడు నిత్యజీవము మనము కలిగియుండి, మన స్వాస్థ్యమును మనము పొందెదము, కావున దేవుని కుమారుడు శరీరధారియగుటకు సమాధానపరచుట (reconciliation) ఒక్కటే కారణము కాదు. మానవాళితో దేవుడొక క్రొత్త నిబంధనను స్థాపింప గలుగునట్లు ఆయనవచ్చెను (హెబ్రీ 8:10).

అనేక విధములుగా యేసు తన ప్రత్యక్షత వలన లోకమును దీవించెను. పరలోక మందును, భూలోకమందును సర్వాధికారమీయబడిన **దైవికరాజుతో** ఆయన దేవుని రాజ్యమును ఆశీర్వదించెను

(మత్తయి 28:18). యదార్థముగా అన్వేషించువారికే అర్థమగురీతిలో ఆయన దేవుని రాజ్యమర్మములను బయలుపరచుటకు ఉపమాన ములనువాడెను. ఇతరులు యేసు బోధల ద్వారా కలవరడి (confounded), ఆయన మాటలు వినక పూర్వము కంటె వినిన తరువాత మరింత అధికముగా గందరగోళము (perplexed)లో పడిరి (మత్తయి 13:10-15). ఆయన నీతి యావత్తు నెరవేర్చును దేశ చట్టమునకు లోబడెను. మరియు మోషే ధర్మశాస్త్రమును సరిగా వ్యాఖ్యానించెను (మత్తయి 3:15; 22:16-22; 12:1-13). మెస్సీయను గూర్చి ప్రవక్తలచేత వ్రాయబడిన వాటన్నింటిని ఆయన నెరవేర్చెను (లూకా 18:31). భౌతికముగాను, మానసికముగాను, ఆత్మీయముగాను, అక్కరలలోనున్న అనేకులకు అద్భుతరీతిలో యేసు సహాయము చేసెను (మత్తయి 4:23,24). రాజ్యమును బోధించుటకు ఆయన శిష్యులకు తర్ఫీదు నిచ్చెను. మరియు ఇవన్నియు చేయుచునే ఆయన తన బంధువుల కొరకును, స్నేహితులకొరకును తన సమయమును వినియోగించెను (మత్తయి 10:1-8; యోహాను 2:1; 12:2).

సాధారణముగా, యేసు భూమిమీద నుండగా చేసిన అనేక సంగతులు ఆయన శరీరధారికాకుండనే జరిగించి యుండగలడు. కాని, ఆయన శరీరధారి కాకుండ అనుగ్రహింపబడ జాలని యొక విషయమేమనగా మానవ ప్రమేయమైన దేవునిరాజ్యము కొరకైన **దేవుని క్రొత్త నిబంధన** మరియు క్రీస్తు యొక్క యాజకత్వము దేవుని కుమారుడు ఎందుకు శరీరధారి యాయెనో అనుదానికి సంబంధించిన మన పఠనమును కొనసాగించుచు ఆరవ పాఠములో దీనిని మనము చర్చించుదము.

లోకములో అధికభాగము దేవుని క్రొత్త నిబంధనను ఇంకను అంగీకరించలేదు. కాని దేవుని కుమారుడైన యేసుక్రీస్తు శరీరధారి ఆయెననుటకు సాక్ష్యముగా యోనాను గూర్చిన సూచన వారికీయబడినది.

> *వ్యభిచారులైన చెడ్డతరము వారు సూచన క్రియ నడుగుచున్నారు. అయితే యోనాను గూర్చిన సూచక క్రియయేగాని మరి ఏ సూచక క్రియయైన వారి కనుగ్రహింపబడదని వారితో చెప్పి వారిని విడిచి వెళ్ళిపోయెను.* — *మత్తయి 16:4*

## చర్చ కోసం ప్రశ్నలు

1. మెస్సీయ ప్రత్యక్షత సమయము ఆసన్నమాయెనని యూదులు ఎట్లు తెలిసి కొనగలిగిరి?
2. లోకములో మెస్సీయ ప్రత్యక్షత కొరకైన ప్రవచనమునకు అవసరమైనవాటిని రోమా రాజ్యము ఏ యే రీతులలో నెరవేర్చినది?
3. తన భౌతిక జననమునకు ముందే యేసు ఉనికి కలిగియుండెనని లేఖనముల ద్వారా నిరూపించుము.
4. మనుష్యకుమారుడు కాక పూర్వము పరలోకమందు క్రీస్తు పరిస్థితి ఎట్లుండెను?
5. యేసు మొదటిగా లోకములోనికి వచ్చినప్పుడు ఆయన కొరకు ఏర్పాటు చేయ బడిన స్వాగత సభను వర్ణింపుము.
6. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని లేఖనముల ద్వారా నిరూపించుము.
7. దేవుడు లోకమును తనతో సమాధాన పరచుకొనుటకు సంబంధించి యేసు యొక్క పనిలో ఇమిడియున్నదానినంతటిని వివరించుము
8. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటవలన ఫలితముగా మనము పొందినదేమి?
9. ఏవిధమైన బలి దేవుని సంతోషపరచును?
10. మనము జీవమును స్వతంత్రించుకొనునట్లుగా ఇప్పటికాలములో దేవుని "నూతన సృష్టి" యగు మనకొరకైన దేవుని లక్ష్యమేమి?
11. తన ప్రత్యక్షతతో యేసుక్రీస్తు లోకమును ఆశీర్వదించిన ఇతర విధములను వరుసగా వ్రాయుము
12. యేసు రాకను అత్యంత అవశ్యకము గావించినదేమి?